జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 26 | జులై | 2025 ◆ పేజీలు : 4



## పట్టణాన్ని సుందర వనంగా తీర్చిదిద్దుతా...

- వన మహోత్సవం లో మొక్కల నాటిన ఎమ్మెల్యే రాగమయి.



**సత్తుపల్లి జూలై25(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి మున్సిపాలిటీ ని సుందరవనంగా తీర్చిదిద్దుతానని, శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం వనం మహోత్సవంలో భాగంగా పట్టణంలోని జ్యోతి నిలయం దగ్గర నుండి సత్తుపల్లి పాత సెంటర్ వరకు డివైడర్లు లో

మిగతా 2 లో...



## విద్యార్థులు పట్టుదలతో.. చదువు పై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు.

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మన జీవితం ఎలా వుండాలనేది మనపైనే ఆధారపడి ఉంటుంది.
- ఇంటర్ తో పాటు పోటీ పరీక్షలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ద పెట్టాలి
- నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పాలేరు ఆర్సీ, జూలై 25, ప్రజాజ్యోతి:** మన జీవితం ఎలా ఉండాలనేది మన పైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను తిరిగి ప్రహరీగోడ నిర్మాణంతో పాటు విద్యార్థులకు కల్పించవలసిన సౌకర్యాలకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్, ఆధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ తాను ప్రభుత్వ విద్యనే అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించానని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్షలతో పాటు విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి ప్రవేశ పోటీ పరీక్షలకు కూడా సమాంతరంగా సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నాం, మనం పోటీ పరీక్షలో రాణిస్తామో లేదో అనే అనుమానాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో మైండ్ నుంచి తీసివేయాలని

మిగతా 2 లో...



## వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి

నాటిన ప్రతి మొక్కను రక్షించాలి.

- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.

**కారేపల్లి,జూలై 25,ప్రజా జ్యోతి:** ప్రతి ఒక్కరూ ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎమ్. రవీంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో శుక్రవారం సింగరేణి మండలం లో చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మండల పరిధిలోని ఆప్పాయి గూడెం పంచాయతీ పరిధిలోని బిక్యాతండా సమీపంలో గల నూతన వెంచర్ నందు గ్రీన్ బెల్ట్ కింద కేటాయించిన ఎకరం 20 గుంటల స్థానంలో 400 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొక్కలు నాటి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా సింగరేణి మండలంలో 60 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు.వన మహోత్సవ కార్యక్రమం లో ప్రతి ఒక్కరు

మిగతా 2 లో...

## ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహణ
- సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన అదనపు కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,శుక్రవారం సీజనల్ వ్యాధుల

మిగతా 2 లో...

## ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శుక్రవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య అధ్యక్షతన ఎన్ డి ఆర్ ఎఫ్ (National Disaster Response Force) బృందం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో ఇటీవల తేలికపాటి నుంచి భారీవర్షాలు

మిగతా 2 లో...

## పట్టణాన్ని సుందర వనంగా తీర్చిదిద్దుతా... ఎమ్మెల్యే రాగమయి.



(మొదటి పేజీ తరువాయి... )

వక్క, మహాగని మొక్కలను నాటినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని పచ్చని మొక్కలతో సుందరవనం గా తీర్చిదిద్దుతానని, వాతావరణం సమతుల్యం కావాలంటే,అడవుల పెరగాలని, కాలాలు సరైన సమయంలో రావాలన్న వాతావరణ మంచిగా ఉండాలని,మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటిని పెంచడం వలన మానవులకు సరైన ఆక్సిజన్, కాలుష్య నివారణ వంటివి ఉపయోగపడ తాయని,ప్రతి ఒక్కరు మొక్కను నాటి , పెద్ద చేయాలని సూచించారు. మొక్కలు మానవ మనుగడకు ఎంతగానో ఉపయోగపడతాయని, అంతరించిపోతున్న అడవులకు కొంత మేరకు మొక్కలు నాటితే పచ్చదనాన్ని పెంచవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు ,గాదె చెన్నారావు ,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, యూనిస్, ఆంగోతు రామారావు ,షరీఫ్, గఫార్ చారి, దూదిపాళ్ల రాంబాబు, తోట సుజలా రాణి,పింగళి సామేలు, కొప్పుల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

(మొదటి పేజీ తరువాయి... )

కురుస్తున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, మున్నేరు పరివాహ ప్రాంతా లలో ఒకవేళ వరదలు సంభవించిన సందర్భంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు,ప్రజల సురక్షిత తరలింపుల అంశాలపై సమగ్రంగా చర్చించారు.వరదల సమయంలో ప్రమాదానికి లోనయ్యే ప్రాంతాలను గుర్తించి వాటి సమీప ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వడం,అవసరమైతే రక్షణ ప్రాంతాలకు తరలింపు, రెస్క్యూ టీమ్స్ సిద్ధంగా ఉంచడం, మౌలిక వసతులు కల్పించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించారు.

## జీళ్ళచెరువులో కోతికి ఘనంగా అంత్యక్రియలు

- గ్రామంలో ఊరేగింపు.. జలాభిషేకం చేసిన ప్రజలు



**పాలేరు జులై 25 ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో శ్రావణ శుక్రవారం విద్యుత్ షాక్ తో కోతి మృతి చెందింది. గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ పైనా కోతులు తిరుగుతుండగా కరెంట్ వైర్ తగిలి ఓ పెద్ద కోతి విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందింది. దీంతో గ్రామస్థులు పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో కోతికి ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామం మొత్తం ఊరేగింపు నిర్వహించారు. ప్రజలందరు పాల్గొని సంబురంగా కోతికి అంత్యక్రియలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెంద్ర అంజయ్య, మాజీ సర్పంచ్ కొండా సత్యం, అంబాల లింగయ్య, కొండా శ్రీనివాస్ రావు, గుండమాల గాంధీ, గోపి శ్రీను, బెజవాడ శ్రీకాంత్, ఐతగాని కోటి, గోపయ్య, కిషోర్, వెంకన్న,ఎల్లయ్య,వీరబాబు,హుస్సేన్,బాలకృష్ణ,నాగేశ్వరరావు,రోశయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో.. చదువు పై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు.





(మొదటి పేజీ తరువాయి... )

కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ సిలబస్ రెగ్యులర్ గా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, పోటీ పరీక్షల్లో రాణించడం వల్ల మంచి కళాశాలలో సీటు లభిస్తుందని, ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.పోటీ పరీక్షలు రాయడం వల్ల తనకు బిట్స్ బిలానీ వంటి గొప్ప విద్యా సంస్థల్లో సీటు లభించిందని, అక్కడ చదివిన తర్వాత తన కెరీర్ చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారం రోజులలో అందుబాటులో పెడతామని తెలిపారు. విద్యార్థులు తమ సమయం రీల్స్ చూస్తూ వృథా చేయకుండా, కాన్సెప్ట్ లను నేర్చుకోవడంలో శ్రద్ధ పెట్టాలని, ఇంటర్నెట్ నుండి కూడా మనం విద్య నేర్చుకోవచ్చని అన్నారు. పట్టుదలతో విద్యార్థులు సమయాన్ని సానుకూలంగా వినియోగిస్తే గొప్ప విజయాలు సాధించగలుగుతారని, విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి అందిస్తామని అన్నారు. ఒత్తిడిని తట్టుకున్న తరువాతే వజ్రం తయారు అవుతుందని, అదే విధంగా మనకు కష్టం వచ్చినప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడితే విజయం సాధ్యం అవుతుందని అన్నారు. జూనియర్ కళాశాల తరగతులను మిస్ కావద్దని కలెక్టర్ సూచించారు. మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి మనదే బాధ్యత అవుతుందని అన్నారు. ఉపాధ్యాయుల బోధన, సూచనలు అనుసరించి బాగా చదువుకుంటే గొప్ప భవిష్యత్తు సొంతం అవుతుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి... )

నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు పారిశుద్ధ్య నిర్వహణ చాలా కీలకమని అన్నారు. మండలంలో వైద్య అధికారి, ఎంపిడిఓ, ఎంపిఓ సమన్వయంతో పని చేయాలని,క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు ఫీల్డ్ లెవల్ అందుబాటులో ఉండాలని అన్నారు.సీజనల్ వ్యాధులు లక్షణాలు గల వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, వ్యాధికి గురైన వారికి చికిత్స అందించడంతో పాటు ఆ ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఆ ప్రాంతంలో 150 ఇండ్లకు అన్ని వైపులా ఫాగింగ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ప్రతి ఆశా కార్యకర్త వద్ద 20 ఆర్.టి.జి.నిర్ధారణ కిట్లను అందించాలని, ఫీవర్ సర్వే సమయంలో లక్షణాలు గల వారికి క్షేత్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించేలా చూడాలని అన్నారు.ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఎక్కడ గుంతలు, నీటి నిల్వ ఉన్నచోట్ల దోమలు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో డెంగ్యూ పాజిటివ్ కేసు ప్రైవేట్ ఆస్పత్రిలో నమోదైన మనకు సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి ఔట్ పేషెంట్ లో నమోదయ్యే ఫీవర్ కేసులను ఈ.పి.హెచ్.ఎం.ఎస్.పోర్టల్ లో నమోదు చేయాలని,ఫీవర్ కేసులను ఏ.ఎన్.ఎం. లు ఫాలో అప్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.లోతట్టు ప్రాంతాలలో రెగ్యులర్ గా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన ప్రతి పేషంట్ కు అవసరమైన చికిత్స కట్టుదిట్టంగా అందించాలని అన్నారు. పి.హెచ్.సి వద్ద అవసరమైన మందులు, లిక్విడ్స్ అందుబాటులో పెట్టాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యనిర్వహణకు స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి రోజూ పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండే డ్రైనేజీలు, ఇతర గుంతలలో పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు.రాబోయే 2 వారాల్లో ప్రతి గ్రామపంచాయతీ ఓ.హెచ్.ఎస్.ఆర్. దగ్గర పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వాటర్ ట్యాంకర్ లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, త్రాగునీటి క్లోరినేషన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో కలుషిత త్రాగునీటి సంబంధిత సమస్యలు ఎక్కడా రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో ఉండే విద్యా సంస్థల్లో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థలు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ హెల్త్ చెకప్ నిర్వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్టడంలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డీపీఓ ఆశాలత, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్,డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు,ఎంపీడీఓలు,వైద్య అధికారులు, ఎంపీఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయండి.

(మొదటి పేజీ తరువాయి... )

భాగస్వామ్యం కావాలన్నారు.ప్రజలు ఇండ్లలో నాటుకునేందుకు పండ్ల మొక్కల్ని అందజేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సూచించారు.ఈ నెల చివరనాటికి గుంతలు తవ్విన ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమం పూర్తయ్యేలా చూడాలని ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు.వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ వెంచర్ నందు పండ్ల మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పర్యావరణ ప్రతికూల పరిస్థితులు అధికమించాలంటే చెట్ల పెంపకం చేపట్టాలన్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో వాగులు పొంగుతున్నాయని అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇటీవల చీమలపాడు రహదారి మార్గంలో మండల వ్యవసాయ అధికారికి తృటిలో తప్పిన ప్రమాదాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్,కారేపల్లి ఎస్సై బి. గోపి, పంచాయతీ కార్యదర్శులు గుగులోతు నెహ్రూ, కృష్ణవేణి,మూడు హరి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్,రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,పరస ట్రస్ట్ చైర్మన్ పట్టాబి రామారావు, పెద్ద బోయిన ఉమాశంకర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి టోనీ,నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య,జిల్లా వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్,మాజీ ఎంపీపీ దేవుల నాయక్,మాజీ ఎంపీటీసీ పెద్ద బోయిన ఉమా శంకర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు భీముడు నాయక్,నాయకులు ఆంగోత్ మత్రూ,హీరాలాల్, వినోద్, సపావట్ నాగులు, పోలగాని శీను, మాజీ ఎంపిటిసి ఈశ్వరి నందరాజు, మండల మహిళా అధ్యక్షురాలు వీసాల ఛాయాదేవి, అడప పుల్లారావు, గోపాల్ నాయక్,మజీద్ పాషా, మేదరి రాజా,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ల బలోపేతానికి కేంద్రం ఏం చర్యలు చేపడుతోంది

- కనీసం 80 శాతం మరియు 20శాతం లోపు పని దినాలు నిర్వర్తించిన కేంద్రాలు ఎన్ని ఉన్నాయి
- అప్ గ్రేడ్ పనుల పురోగతి, నిధుల వివరాలు తెలపండి
- లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక అంగన్ వాడీ సెంటర్ల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. కనీసం 80 శాతం ఆ తర్వాత 20 శాతం లోపు పనిదినాలు నిర్వర్తించిన కేంద్రాలు,అలాగే.. అప్ గ్రేడ్ పురోగతి, నిధుల వివరాలు తెలపాల్సిందిగా కోరారు.దీనికి కేంద్ర మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.పోషణ్ ట్రాకర్ డేటా ప్రకారం..2024 నుంచి ఈ ఏడాది జూన్ నాటికి కనీసం 80 శాతం పని దినాలు నిర్వర్తించిన సెంటర్లు దేశవ్యాప్తంగా 11,88,217 ఉండగా ఇందులో తెలంగాణవి 32,551 ఉన్నాయని, 20 శాతం లోపు తెరిచిన సెంటర్లు దేశవ్యాప్తంగా 29,830 ఉండగా.. తెలంగాణవి 386 కలవని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు.మొత్తం 12,71,520 సెంటర్లకు తాగునీటి సౌకర్యం కలదని,మరుగు దొడ్డి సౌకర్యం ఉన్న కేంద్రాలు 10,60,429, వంట షెడ్డు కలిగినవి 9,32,777 సెంటర్లు ఉన్నాయని పేర్కొన్నారు.ఇక అప్ గ్రేడ్ కు సంబంధించి..2లక్షల సెంటర్లు ఎంపికయ్యాయని, ఇందులో తెలంగాణకు సంబంధించి 5,008 ఉన్నాయని, కేంద్రం రూ.30 కోట్లు కేటాయించగా రూ. 2.7 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

## మేడ భాస్కరరావును పరామర్శించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి ఆర్ సి. జూలై25(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కొత్త కారాయి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేడా భాస్కరరావు ఇటీవల అనారోగ్యానికి గురి అయినారు. శుక్రవారం రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని పరామర్శించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు,సలహాలు అందజేశారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఉప ముఖ్యమంత్రి చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**బోనకల్,జూలై 25,(ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో ఆళ్లపాడు గ్రామానికి చెందిన పలువురు వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకున్న తర్వాత వారికీ గ్రామ కాంగ్రెస్ పార్టీ సహకారంతో మంజూరైన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు చేతులు మీదుగా పంపిణీ చేశారు.రాజకీయాలకతీతంగా గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన పేద మధ్య తరగతి వారు ఏదైనా అనారోగ్య కారణాలవల్ల ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటే ప్రతి ఒక్కరికి సిఎం సహాయం ద్వారా ఆర్థిక సహాయం అందించడంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు అన్నారు,లబ్ధిదారుల వివరాలు పట్టాన్ మస్తాన్ ఖాన్ 60000 వేలు, బుంగ వెంకట రావమ్మ 19000, వేలు,బుంగ హనుమంతరావు 19,000 వేల రూపాయల చెక్కులను వారికీ అందజేశారు,ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు,మండల కమిటీ సభ్యుడు పారా వెంకట మోహన్ రావు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు తోటకూర వెంకటేశ్వరరావు, రైతు సంఘం అధ్యక్షుడు మందడపు రవి,ఆల్లపాడు గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మరీదు వీరబాబు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## తల్లాడ ఆసుపత్రిని సందర్శించిన అదనపు కలెక్టర్ శ్రీజ, డిఎంహెచ్ వో కళావతి భాయ్



**తల్లాడ, జులై 25 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ, జిల్లా వైద్య అధికారి కళావతి భాయ్ శుక్రవారం సందర్శించారు. అనారోగ్యంతో మృతిచెందిన యోగా ట్రైనర్ కందుల శ్రీదేవి మృతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ల్యాబును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డాక్టర్ ప్రాథమిక వైద్యులు రత్న మనోహర్ ను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా శ్రీదేవి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట డిప్యూటీ డిఎంహెచ్ వో సీతారాం, ఎంపీడీవో సురేష్ బాబు, తల్లాడ మేజర్ పంచాయతీ కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

## 24 డివిజన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా చేపట్టిన సొంతింటి కల పట్టాలు పంపిణీ

- 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక సొంత స్థలం ఉండి అర్హులైన ప్రతి పేదవాడు సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలనే కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేయబోతుంది. మంత్రివర్యులు తుమ్మలనాగేశ్వరావు ఆదేశాల మేరకు దీనికి సంబంధించిన పట్టాలను బోనకల్ క్రాస్ రోడ్ ఆఫీస్ నందు స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపుమురళి చేతుల మీదుగా 15 మంది లబ్ధిదారులకు అందజేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అభయహస్తంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద కొత్తగా ఇల్లు నిర్మిచుటకు రూ.5,00,000/- ఆర్థిక సహాయం (పూర్తి సబ్సిడితో ) మంజూరు చేయడమైనది . ఈ మంజూరు ఉత్తర్వులు అందిన 45 రోజుల లోపు ఇంటి నిర్మాణము పనిని మొదలు పెట్టి సంవత్సరములోపు ఇంటిని పూర్తి చేసుకోవలి , ఇంటి నిర్మాణము 400 చదరపు అడుగుల విస్తీర్ణము తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా ఆర్ సి సి స్లాబుతో నిర్మించుకోవాలి , రెండు గదులతో పాటు వంట గది ,మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించాలి , తదుపరి లబ్దిదారుడు అనర్హతగా తేలినా , నిభందనలకు విరుద్ధముగా ఇల్లు నిర్మించినట్టు తేలినా ఇంటి మంజూరును రద్దు చేస్తూ అప్పటి వరకు చెల్లించిన బిల్లుల మొత్తము . ఆర్.ఆర్ చట్ట ప్రకారము తిరిగి వసూలు చేయబడుతుంది , ఇంటి నిర్మాణమునుకు మంజురైన రూ.5,00,000/- లకు ఈ క్రింద చూపబడిన నిర్మాణ దశలలో లబ్దిదారునకు బిల్లులు చెల్లించబడతాయి . మొదటి బిల్లు బేస్మెంట్ నిర్మించిన తర్వాత 1,00,000/- రూపాయలు , రెండవ బిల్లు గోడలు కట్టిన తర్వాత 100000/- రూపాయలు , మూడవ బిల్లు స్లాబ్ వేసిన తర్వాత 200000/- రూపాయలు చివరి బిల్లు ఇంటి నిర్మాణం పూర్తి అయినా తర్వాత 100000/- రూపాయలు మరుగుదొడ్డి ,ప్లాస్టరింగ్ ,తలుపులు అమర్చిన తర్వాత వస్తుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ నాగాటి చంద్రశేఖర్ , రేఖ లక్ష్మణ్ , వరద వెంకన్న ,సురపనేని సురేష్,పోలూరి నాగార్జున , మునిశెట్టి మహేష్ , సూరపనేని సురేష్ ,మహిళా నాయకురాలు రేఖ భార్గవి , మరికంటి అనుష ,జోయ ,పొనుగోటి స్వప్న తదితరులు పాల్గొన్నారు .

## గేటు రేలకాయలపల్లిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కారేపల్లి, జూలై 25, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేటు రేలకాయల పల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్ బానోత్ సక్రం నాయక్ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. సక్రం నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎంతగానో కృషి చేస్తున్నారు. ఆయన ఆయు ఆరోగ్య లతో సుఖ సంతోషాలతో ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని పేదలకు సేవ చేయాలని, దేవుడు కృప ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్ ఈసాల సందీప్, బానోత్ తారాచంద్, సీతారాములు, ధర్మసోత్ సూర్య, షేక్ మీరా సాహెబ్, జవాజి కుమార్, చింత శ్రీను, రవి, గణితి రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ఆర్చి నిర్మాణానికి రూ.25 లక్షల నిధులు మంజూరు



**కారేపల్లి, జూలై 25, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం కొత్తూరు తండా గ్రామునందు వేంచేసి ఉన్న శ్రీ స్వయంభు శ్రీలవకుశ సమేత శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానము నకు వెళ్ళు మార్గం అయిన , ఇల్లందు నుండి ఖమ్మం కు వెళ్ళు జాతీయ రహదారి సీతారాంపురం స్టేజి పక్కన కొత్తూరు తండా బస్ స్టేజి రోడ్డు పక్కన స్వామి వారి పేరుతో ఆర్చి నిర్మాణం కొరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు సిజిఎఫ్ నిధుల నుండి 25 లక్షల రూపాయలను మంజూరు చేసినట్టు ఆలయ అర్చకులు రవీందర్, సురేష్ స్వామీజీలు శుక్రవారం తెలిపారు. దేవాలయం వద్ద వారు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ల చొరవతో, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశంతో , దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ సిజిఎఫ్ నిధుల నుండి 25 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. అందుకు సహకరించిన మంత్రి పొంగులేటి కి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు, మంత్రి కొండా సురేఖకు తాము, తమతో పాటు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక భూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్ కామేపల్లి, సింగరేణి మండలాల తహసీల్దార్ కార్యాలయాలను శుక్రవారం తనిఖీ చేసి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్,అధికారులకు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కామేపల్లి, సింగరేణి మండల తహసీల్దార్లు సిహెచ్.సుధాకర్, ఏ. రమేష్,అధికారులు,సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# అదనపు కలెక్టర్ శ్రీజకు వినతి అందించిన ఆపతి రామారావు



**తల్లాడ, జులై 25 (ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలో పలు సమస్యలను పరిష్కరించాలని బిజెపి జిల్లా నాయకులు ఆపతి వెంకట రామారావు శుక్రవారం తల్లాడకు వచ్చిన అదన కలెక్టర్ శ్రీజకు వినతిపత్రం అందించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, రైతులకు యూరియా, గ్రామాల్లో డ్రైనేజీలు తదితర సమస్యలను పరిష్కరించాలని వినతిలో పేర్కొన్నారు. అన్నారుగూడెంలో రహదారులన్నీ అపరిశుభ్రంగా ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె కృష్ణారావు, మండల ప్రధాన కార్యదర్శి పెరిక కిరణ్ గౌడ్ ఉన్నారు.

# జీళ్ళచెరువులో ముమ్మరంగా డ్రైనేజీలు పూడిక తీత పనులు

**పాలేరు జులై 25 ప్రజా జ్యోతి :**కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యవేక్షణలో ఏళ్ళ తరబడి పూడిపోయి ఉన్న కచ్చ డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజీలు, కచ్చ డ్రైనేజీలు గత పదేళ్ళుగా పూడిక తీయకపోవడంతో అవి పూడిపోయి వరద నీరు ఇండ్లలోకి వచ్చి, చిన్న పాటి వర్షానికి జలమయమవుతున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీగా వరద నీరు రావడం కాలనీ ఇండ్లలోకి వెళ్ళడంతో ఇళ్ళు జలమయమైయ్యాయి. దీంతో స్పందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచా యతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో డ్రైనేజీలను పూడిక తీయించారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. కాగా నాయకులు స్పందించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి ఈ విషయాన్ని, కాలనీ పరిస్థితిని వివరించి సీసీ, డ్రైనేజీలు నిర్మాణం చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, గోపి లక్ష్మయ్య, సిబ్బంది గోపి రమేష్, కత్తి వెంకటేశ్వర్లు, బాలబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



# ముగ్గురు సైబర్ నేరస్థులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైం పోలీసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మీ ఆధార్ కార్డ్ ద్వారా సిమ్ములు తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు , జాబ్ ఫ్రాడ్స్ ,మనీలాండరింగ్ జరిగాయని, ఈ కేసులలో అరెస్టు చేస్తామని నేతాజీ నగర్ ఖమ్మం అర్బన్ మండలంకి చెందిన రిటైర్డ్ ఉద్యోగి ని బెదిరించి, డిజటల్ అరెస్టు చేసి సుమారు 59 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు అనంతపురం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు.కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడుని ఫోన్ లో జాబ్ ఫ్రాడ్స్ , మనీలాండరింగ్ కి పాల్పడ్డారని, బెంగళూరు పోలీసులమని, డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలుదఫాలుగా సుమారు 59 లక్షలు రూపాయలు దోచుకున్న కేసులో రూ. 9 లక్షలు అకౌంట్ కి వెళ్ళిన డి. యెర్రి స్వామి, వయస్సు 35 సం,లును అరెస్ట్ చేసి విచారించగా తను ఇంకో ఇద్దరు ఇ.లక్ష్మానాయక్,వయస్సు 35సం లు, కె .నారాయణ రెడ్డి,వయస్సు 49 సం లు కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నారు.అట్టి ముగ్గురిని అనంతపురం లో అరెస్ట్ చేసినట్లు,ముగ్గురు నిందితులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరచి,రిమాండ్ కి తరలించారని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి,ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం లో నిందుతుల్ని అరెస్టు చేసి, ఖమ్మంకి తీసువచ్చి,రిమాండ్ చేసిన సైబర్ క్రైం ఇన్ ఛార్జి డి.ఎస్పి. టి. లక్షి నారాయణ కి, ఇన్స్పెక్టర్ యాసిన్ అలీ ని,ఎస్సైలు రంజితకుమార్,సహకరించిన ఏస్సై విజయ్ కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి. అభినందించారు.

# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పలకలను పంపిణీ చేసిన రంజిత్ కుమార్



**తల్లాడ(వైరా), జూలై 25 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఊటుకూరు రంజిత్ ఆధ్వర్యంలో కొనిజర్ల మండలంలోని పెద్ద గోపతి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి చిన్నారుల మధ్య జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వందమంది చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ బాబు, సెక్రెటరీ రవీందర్ చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ పార్వతి, గిరిజమ్మ, మంగమ్మ, మిధును కుమార్, శ్యామ్, జీవన్, గోపి సైదారావు శివకృష్ణ కుమార్, చింటూ పాల్గొన్నారు.

# నిత్యవసర వస్తువుల పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని రైతులు కూలీ రేట్లు పెంచాలి

- మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు



**బోనకల్, జూలై 25,(ప్రజాజ్యోతి):**మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో శుక్రవారం గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం సమావేశాన్ని మరీదు కోటమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు హాజరై మాట్లాడతూ రోజురోజుకీ నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని రైతులు సహృదయంతో ఆలోచించి వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు కొంతమేర పెంచాలని,సిపిఎం పోరాట ఫలితంగా తెచ్చుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందని దాన్ని అడ్డుకోవాలంటే వ్యవసాయ కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,అధ్యక్ష కార్యదర్శులుగా మరీదు కోటమ్మ,బండి నాగేంద్రలను,సభ్యులుగా బండి విజయనిర్మల,సుగుణ, నాగరత్నం,పద్మ,సైదమ్మ,రేణుక,బండి నాగేశ్వరరావు లను కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు కొమ్మినేని సీతారాములు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్లను ఆవిష్కరణ




**బోనకల్,జూలై 25,(ప్రజాజ్యోతి) :**మండల పరిధిలోని తూటికుంట్ల చైతన్య విద్యాలయంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పోస్టర్లను మండల విద్యాధికారి దామాల పుల్లయ్య,క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక కారణాల చేత పాఠశాల మానివేసిన విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగస్తులు, అంగన్వాడీలు, వ్యాపారస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పదవ తరగతి ఒకే సంవత్సరంలో ఇంటర్ విద్యను పూర్తి చేసుకోవచ్చని, ఈ సర్టిఫికెట్ అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కలిగి ఉంటుందని తెలియజేశారు. అడ్మిషన్ పొందడానికి వివరాలకు 9866153580, 8897475358 సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థ అధినేత హుస్సేన్ ఎంఆర్ సి,రేగళ్ళ రాణి పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

- గ్రామంలో అన్నదానం నిర్వహించిన నాయకులు



**బోనకల్, జూలై 25,(ప్రజాజ్యోతి) :**కేసీఆర్ తనయుడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 49వ జన్మదిన వేడుకను మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం గ్రామ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,బీసీ కాలనీ నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మహా అన్నదానం ప్రారంభిం చారు. కమల్ రాజు మాట్లాడుతూ కేటీఆర్ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవు తూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని కోరారు.భగవంతుడు ఆయ నకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ జెర్రీపోతుల రవీందర్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు,వివిధ హోదాలో ఉన్న మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.